# బీఆర్ఎస్‌వైపు..అన్ని పార్టీల చూపు

- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- పార్టీలోకి కాంగ్రెస్ నేత కర్ర భాస్కర్‌రెడ్డి
- గులాబీ కండువా కప్పి ఆహ్వానం



సుల్తానాబాద్‌రల్:భాస్కర్‌రెడ్డికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్‌రూరల్, నవంబర్ 3: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చూసి అన్ని పార్టీల నాయకులు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ఉద్ఘాటించారు. సుల్తానాబాద్ మండలం తొగర్రాయికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత కర్ర భాస్కర్‌రెడ్డితో పాటు పలువురు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే పెద్దపల్లిలోని తన క్యాంపు ఆఫీసులో గులాబీ కండువాలు కప్పారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పాత, కొత్తవారు సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు, నాయకులు కంకణాల అశాలు, శ్రీనివాస్‌రావు ఉన్నారు.

**ముస్లింల బతుకుల్లో వెలుగులు నింపినం**

పెద్దపల్లి, నవంబర్ 3:స్వరాష్ట్రంలోనే ముస్లింల బతుకుల్లో వెలుగులు నిండాయని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ వారి అభ్యున్నతికి అనేక పథకాలు తెచ్చారని కొనియాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. శుక్రవారం మైనార్టీనేత ఎంఏ ముజీబ్ ఆధ్వర్యంలో 'బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం.. ముస్లిం ల జీవితాల్లో వెలుగులు నింపుకుందాం' పేరిట ప్రచురించిన కరపత్రాలను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దాసరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి తెలంగాణ సర్కారు పెద్దపీట వేసిందని చెప్పారు. ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం ఇస్తున్నామని గుర్తుచేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతివ్వాలని కోరారు. కాంగ్రెస్ అబద్ధాల గ్యారెంటీలను నమ్మి ఆగంకావద్దని సూచించారు. కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నజ్మీన్ సుల్తానా మొబిన్, కౌన్సిలర్లు నూర్జహాన్ అష్రఫ్, హబీబా బేగం ఖదీర్ ఖాన్, కోఆప్షన్ సభ్యుడు ఫహీం నాయకులు జావిద్, అజీజ్, తబ్రేజ్ పాల్గొన్నారు.

# అడ్లూరి ఆగడాలు భరించలేకే బీఆర్ఎస్‌లోకి

- విలేకరుల సమావేశంలో ఆవుల శ్రీనివాస్ ● మంత్రి కొప్పుల గెలుపుకోసం కృషి చేస్తాం
- గులాబీ గూటికి గోపాల్‌రావుపేట, చామనపల్లి మాజీ సర్పంచులు



ధర్మారం : మంత్రి ఈశ్వర్ సమక్షంలో చేరిన మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, గోపాల్రావుపేట, చామనపల్లి సర్పంచ్

ధర్మారం/ధర్మపురి, నవంబర్ 3: ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆగడాలు భరించలేకే తన సోదరుడితో బీఆర్ఎస్‌లో చేరామని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ప్రకటించారు. శుక్రవారం ఆయన సోదరుడు డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల వేణు ఆ పార్టీకి రాజీనామా చేసి ధర్మపురిలోని మంత్రి ఆఫీసులో కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరితో పాటు కాంగ్రెస్ కు గోపాల్‌రావుపేట కనుకుట్ల సుజాత–శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ జనగామ అంజయ్య, ఉప సర్పంచ్ సంకసాని సతీశ్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సందినేని కొమురయ్య, పార్టీ సలహాకమిటీ మండల సభ్యుడు గాగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో.. చామనపల్లి మాజీ సర్పంచ్ పాలమాకుల ఉపేందర్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. కాగా ధర్మారంలోని బీఆర్ఎస్ ఆఫీసులో పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్‌తో కలిసి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడారు. పదిహేనేండ్లుగా లక్ష్మణ్‌కుమార్‌తో పనిచేశామని, కానీ ఆయన తమను అనేక ఇబ్బందులకు గురిచేశాడని ఆరోపించారు. ఆయన రాజకీయ ప్రయాణంలో స్పష్టతలేదని విమర్శించారు. దళితబంధుపైన రాద్ధాంతం చేశాడని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ నిన్నటి ప్రజా ఆశీర్వాద సభలో ధర్మపురి నియోజకవర్గంలోని దళితులందరికీ దళితబంధు వర్తింపజేస్తామని చెప్పడం సంతోషకరమన్నారు. ఈ విషయంలో అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వైఖరిని చెప్పాలని డిమాండ్ చేశారు. తాము మంత్రి కొప్పుల విజయం కోసం కష్టపడి పనిచేస్తామని పేర్కొన్నారు. కొందరు కాంగ్రెస్ నాయకులు తనపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కాగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌తో సహ, గోపాల్‌రావుపేట, చామనపల్లి గ్రామాల మాజీ సర్పంచులు బీఆర్ఎస్‌లో చేరడంతో హస్తంపార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. సమావేశంలో ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు,మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రఫి, ఎంపీటీసీ తుమ్మల రాంబాబు పాల్గొన్నారు.

## తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న తపాలా సబ్ డివిజనల్ అధికారి నరేశ్

ధర్మారం, నవంబర్ 3: పోస్టాఫీస్‌లో కల్పిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి సబ్ డివిజన్ అధికారి నరేశ్ అరికాల కోరారు. ఈ మేరకు శుక్రవారం ధర్మారం మండలం బొమ్మారెడ్డిపల్లి గ్రామంలోని జీపీ ఆవరణలో బొమ్మారెడ్డిపల్లి సర్పంచ్ గాగిరెడ్డి ప్రేమలత రెడ్డి అధ్యక్షతన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా అధికారి నరేశ్ మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నామని తెలిపారు. దీంతో ప్రజలకు మరింత చేరువగా తపాలా సేవలను తీసుకెళ్లే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎస్‌పీఎం రవికుమార్ పోస్టల్ శాఖలో వివిధ రకాల పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తపాలా శాఖాధికారి పసునూరి ప్రభాకర్, ఎంవో కుమారస్వామి, బండారి, బీపీఎం ఏనుగు సంజీవరెడ్డి, ఇతర తపాలా సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల పర్వం ప్రారంభం

జ్యోతినగర్, నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం శుక్రవారం ప్రారంభమైంది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పెద్దపల్లి ఆదనపు కలెక్టర్ జే అరుణశ్రీ ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఎన్టీపీసీ టీటీఎస్‌లోని జడ్పీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ ఆఫీసులో నామినేషన్లు దాఖలుకు అవకాశం కల్పించామని చెప్పారు. 10 వ తేదీలోగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు నామినేషన్లు పత్రాలు సమర్పించాలని కోరారు. సెలవురోజుల్లో నామినేషన్లు వేసేందుకు అవకాశం లేదన్నారు. 13న నామినేషన్ల పరిశీలన, 15వ తేదీ వరకు ఉపసంహరణకు గడువు ఉన్నదని చెప్పారు.

# అందుబాటులో ఉంటా..అభివృద్ధి చేస్తా

- హైదరాబాద్ నుంచి వచ్చేవారిని నమ్మొద్దు ● రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ ● వేంనూర్, ఈసాలతక్కళ్లపల్లి, పాలకుర్తిలో ప్రచారం



వేంనూర్‌లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటిచందర్

పాలకుర్తి, నవంబర్ 3: రామగుండం ఎమ్మెల్యేగా మళ్లీ గెలిపిస్తే అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలు ఆలోచించాలని..ఎన్నికల సమయంలో హైదరాబాద్ నుంచి వచ్చే వారిని నమ్మవద్దని కోరారు. శుక్రవారం రాత్రి మండలంలోని వేంనూర్, ఈసాలతక్కళపల్లి, పాలకుర్తి గ్రామాల్లో నియోజకవర్గ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి ప్రజాఆంకితయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. అనంతరం కరోనా కాలంలోనూ ప్రజల కష్టాల్లో పాలుపంచుకున్నానని గుర్తుచేశారు. విరివిగా నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేశానని చెప్పారు. కాగా మూడు గ్రామాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు, రైతులు పాల్గొని ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. కారుగుర్తుకు ఓటు వేస్తామని తీర్మానించారు. వైస్ఎంపీపీ ఎర్రంస్వామి, సర్పంచ్‌లు కోలలత, గొండ్రవందర్, దుర్గంజగన్, ఎంపీటీసీ దుర్గంకుమార్, మండలాధ్యక్షుడు ఇంజపూరి నవీన్‌కుమార్, నాయకులు శ్రీపతి శంకర్‌గౌడ్, పొన్నంసత్తయ్య, ముల్కలకొమురయ్య, గుళ్ల శ్యాం, కుదిరెసతీష్, గుండా దేవేందర్, మాదాసుసతీష్, మాదాసు భూమయ్య, బండి శ్రీనివాస్‌గౌడ్, తిరుపతి, పొన్నంరాములుగౌడ్ పాల్గొన్నారు.

**మైనార్టీల సంక్షేమానికి కృషి**

జ్యోతినగర్ (రామగుండం), నవంబర్ 3: ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని కోరుకంటి చందర్ చెప్పారు. శుక్రవారం రామగుండంలోని ముస్లింలతో చందర్ ముఖాముఖీ నిర్వహించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ రంజాన్ కానుకగా పేద ముస్లింలకు బట్టలు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గ ముస్లింలకు అండగా ఉంటానని ఈ నెల 30న కారుగుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఇక్కడ మున్సిపల్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, ముదాం శ్రీనివాస్, జాహిద్‌పాషా, అతరొద్దీన్, అల్లి గణేశ్ ఉన్నారు.



పెద్దపల్లి కమాన్: ఉపాధ్యాయురాలికి సూచనలు ఇస్తున్న డీఈవో మాధవి

# అభ్యసన ఫలితాల సామర్థ్యాలపై సర్వే

పెద్దపల్లి కమాన్, నవంబర్ 3 : జిల్లాలో 479 ఎంపిక ప్రభుత్వ, ప్రైవేట్, ప్రభుత్వ సహాయ పాఠశాలల్లో 3వ, 6వ, 9వ తరగతులు చదువుతున్న విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంచేందుకు శుక్రవారం అచీవ్‌మెంట్ సర్వే నిర్వహించారు. 529 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ కళాశాల విద్యార్థులను ఎంపిక చేశారు. వీరికి సహాయం చేసేందుకు 24 మంది ప్రధానోపాధ్యాయులు కోఆర్డినేటర్స్‌గా వ్యవహరించారు. మూడో తరగతి విద్యార్థులకు 40 ప్రశ్నలు ఒక గంటలో, 6వ తరగతి విద్యార్థులకు 50 ప్రశ్నలు 75 నిమిషాల్లో, 9వ తరగతి విద్యార్థులకు 60 ప్రశ్నలు 90 నిమిషాల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ పరీక్ష ద్వారా విద్యార్థుల్లోని సామర్థ్యాలను గుర్తించవచ్చు. అలాగే ఉపాధ్యాయుల బోధన ఏవిధంగా ఉంది, అభ్యాసనా సామర్థ్యాల సాధన ఎలా ఉంది అనే అంశాలపై సర్వేలో అంచనా వేస్తారు. పలు పాఠశాల్లో నిర్వహించిన పరీక్షను డీఈవో డీ మాధవి పరిశీలించారు.

**17లోగా పదో తరగతి వార్షిక పరీక్ష ఫీజు చెల్లించాలి**

పెద్దపల్లి కమాన్, నవంబర్ 3 : ఈనెల 17వ తేదీలోగా పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఆలస్య రుసుం లేకుండా పరీక్షా ఫీజు సంబంధిత ప్రధానోపాధ్యాయులకు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డీ మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50 ఆలస్య రుసుంతో నవంబర్ 18 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు, రూ.200 ఆలస్య రుసుంతో డిసెంబర్ 2 నుంచి 11వ తేదీ వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబర్ 12 నుంచి 20వ తేదీ వరకు పరీక్షా ఫీజు చెల్లించవచ్చని డీఈవో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.20 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.24 వేలు ఉన్నవారు తహసీల్దార్ నుంచి ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పిస్తే పరీక్షా ఫీజు రూ.125 వరకు మినహాయిస్తారని డీఈవో తెలిపారు.

## మెయిన్ గేట్ వాల్వ్ పనులను పరిశీలించిన కమిషనర్

సుల్తానాబాద్, నవంబర్ 3 : పట్టణంలోని రాజీవ్‌రహదారికి పక్కన గరిగె మధురయ్య ఇంటి ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన కొత్త గేట్ వాల్వ్ పనులను మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ పరిశీలించారు. వాటర్ సప్లై విషయంలో ఇబ్బందులు రావడంతో నూతనంగా గేట్‌వాల్వ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడ మున్సిపల్ సిబ్బందితోపాటు, కార్మికులున్నారు.